రహదారుణాలు


బళ్లికురవ-అద్దంకి రోడ్డు మలుపులో రోడ్డుపైనే విద్యుత్ పోల్స్


అంబడిపూడి-కొమ్మినేవారిపాలెంలో రోడ్డులో మలుపులు


బళ్లికురవ-మార్టూరు రోడ్డులో వేసిన గ్రానైట్ వ్యర్థాలు

- మలుపుల్లో విద్యుత్ పోల్స్
- రోడ్ల వెంటనే గ్రానైట్ వ్యర్థాలు
- పట్టించుకోని అధికారులు
- నిత్యం ప్రమాదాలే..

బళ్లికురవ: ప్రధాన రహదారులు మృత్యుమార్గాలుగా మారాయి. మలుపుల్లోనే విద్యుత్ పోల్స్ లైన్ల ఏర్పాటుతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. బళ్లికురవ-అద్దంకి, బళ్లికురవ- సమతమాగులూరు, చెన్నుపల్లి-అనంతవరం, బళ్లికురవ-కొమ్మాలపాడు, అంబడిపూడి-కొమ్మినేనివారిపాలెం, వైదన-రామకూరు, బళ్లికురవ- మార్టూరు, చెనునపల్లి- వైదన, రోడ్ల మలుపుతో ఇబ్బందులు పడుతున్నారు. ఆ మలుపులతో పాటు విద్యుత్ లైన్లు తారు రోడ్డు అంచునే ఉండటంతో మార్జిన్ లేక భారీ వాహనాలు, వరిగడ్డి ట్రక్కులు ఎదురైతే పక్కకు తప్పుకునే వీలు లేకుండా పోతోంది. ఇటీవల బళ్లికురవ, ఈర్లకొండ క్వారీలకు వచ్చే గ్రానైట్ లారీ, వల్లాపల్లి, అంబడిపూడి గ్రామాల మధ్య రోడ్డు అంచునే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. ఆ సమయంలో విద్యుత్ సరఫరా లేక పోవడంతో పెను ప్రమాదం తప్పింది. మెయిన్ లైన్ కావడంతో విద్యుత్ అధికారులు వెంటనే వచ్చి కొత్త పోల్ ఏర్పాటుతో తెగిన వైర్లను సరి చేశారు.

రోడ్ల వెంటనే వ్యర్థాలు

గోతులతో అధ్వాన స్థితికి చేరినరోడ్డు మార్జిన్‌పై గ్రానైట్ నిర్వాహకులు వ్యర్థాలను పడవేస్తున్నారు. బళ్లిరవ-కొమ్మాలపాడు, బళ్లికురవ- మార్టూరు, నక్కబొక్కలపాడు- కొణిదెన, చెన్నుపల్లి- అనంతవరం రోడ్డు మార్జిన్‌లో గ్రానైట్ వ్యర్థాలతోపాటు, తడి చెత్త, పొడి చెత్తను కూడా పడవేస్తున్నారు. ఇలా వ్యర్థాలను వేస్తున్నా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇటీవల చెన్నుపల్లి-వైదన లింకు రోడ్డును మూడు కోట్లతో అభివృద్ధి చేశారు. అయితే రోడ్డుపైనే విద్యుత్ స్తంభాలు వేయడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతాయని ఇంజినీరింగ్ అధికారులు విద్యుత్ శాఖ ఏఈ, కాంట్రాక్టరుకు చెప్పినా పట్టించుకోకుండా రోడ్డునపైనే వేశారు. ఇలా ప్రమాదాలు చోటు చేసుకుంటునాయి.

విద్యుత్ పోల్స్‌తో ప్రమాదాలు



రోడ్లే మలుపులు ఆ మలుపులకు తగ్గట్టుగా విద్యుత్ మెయిన్ లైన్ పోల్స్, సప్‌లై వైర్లు రోడ్డుపైనే ఉండటంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. రోడ్డుకు దిగువ భాగంలో విద్యుత్ లైన్‌ను ఏర్పాటు చేస్తే ప్రమాదాల తప్పుతాయి.

– మేగడం శ్రీనివాసరెడ్డి, వల్లాపల్లి

వ్యర్థాలు పడేసే వారిపై చర్యలు



రోడ్డుపై వ్యవర్థాలు పడేస్తున్నారు. గ్రానైట్ వ్యర్థాలను పడేస్తున్నారు. వర్షాలకు చెత్త కుళ్లి దుర్గంధంతోపాటు గ్రానైట్ వ్యర్థాల వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వ్యర్థాలు పడేసేవరిపై చర్యలు తీసుకోవాలి.

– కుంచపు రాఘవరావు, కొణిదెన

లైసెన్స్ లేకుంటే చర్యలు


మాట్లాడుతున్న ఏఓ మేరిమ్మ

ఇంకొల్లు(చినగంజాం): ఎరువులు, పురుగు మందులు, విత్తన వ్యాపారులకు లైసెన్స్‌లు తప్పనిసరిగా కలిగి ఉండాలని వ్యవసాయాధికారి ఎన్. మేరిమ్మ సూచించారు. మండలంలోని వ్యవసాయాధికారి కార్యాలయంలో మండల వ్యవసాయాధికారి ఎన్. మేరిమ్మ అధ్యక్షతన ఎరువులు, పురుగుమందులు, విత్తనాల వ్యాపారులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు వ్యాపారులంతా తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండలని లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. లైస్టర్, బిల్లు పుస్తకాలను మండల వ్యవసాయాధికారితో సర్టిఫికెట్ చేయించుకోవాలని తెలిపారు.

కౌలు రైతులకు సహకరించాలి


కొరిశపాడులో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న అధికారులు

మేదరమెట్ల: పంటసాగు ధ్రువీకరణ పత్రాల కోసం భూయజమానులు కౌలు రైతులకు సహకరించాలని తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి అన్నారు. దళిత బహుజన రిసోర్స్‌సెంటర్ ఆధ్వర్యంలో కొరిశపాడులో శనివారం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ సాగు చేస్తున్న కౌలు భూముల సాగుపై మాత్రమే హక్కు ఉంటుందని భూమిపై కాదని పేర్కొన్నారు. రైతు సేవా కేంద్రాల్లో గ్రామ రెవెన్యూ అధికారి గ్రామ వ్యవసాయ సహాయకుల సహకారంతో పంటసాగు ధ్రువీకరణ పత్రాలను పొందాలన్నారు. ఈ పత్రాల వలన అన్నదాత సుఖీభవ, ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా వంటి పథకాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో భాగంగా పంటసాగుదారుల చట్టంపై అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు. డీటీ మెహతాజ్, రెవెన్యూ అధికారులు, సుధాకర్, యల్లమంద, రాజశేఖర్, మురళి పాల్గొన్నారు.

రేపటి నుంచి పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభం


మార్కెట్ యార్డును పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

జె.పంగులూరు: మండల పరిధిలోని మార్కెట్ యార్డులో సోమవారం నుంచి పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభం కానున్నట్లు ఏఓ సుబ్బారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డును నాయకులు, అధికారులు పరిశీలించారు. ఈ మార్కెట్ యార్డును విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పార్థసారది, ఎంఎల్ఏ ఏలూరి సాంబశివరావు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు


సూరేపల్లిలో పొలాల్లో తెగిపడిన సప్లయ్ వైరు

బళ్లికురవ: పొలాలకు త్రిఫేజ్ విద్యుత్ సరఫరానిచ్చే సప్లయ్ వైర్లు తెగి కింద పడి వారం రోజులైంది. అయినా అధికారులు పట్టించుకోవటంలేదు. దీంతో సూరేపల్లి గ్రామ రైతులు భయాందోళన చెందుతున్నారు. మండలంలోని సూరేపల్లి గ్రామానికి తూర్పువైపున చంటి శ్రీనివాసరెడ్డి పొలం నుంచి చావలి వెంకటరావు పొలం వరకు విద్యుత్ లైన్, ట్రాన్స్ ఫార్మర్లున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలు, ఈదురుగాలుల ప్రభావానికి సప్లయ్ వైర్లు తెగిపడటం, సరఫరా ఉండటంతో ఏ సమయంలో ఏ ప్రమాదం ముంచుకు వస్తుందోనని రైతులు భయపడుతున్నారు. అధికారుల దృష్టికి తెస్తున్నా కాలం వెళ్లదీస్తున్నారని.. ఏదైనా ప్రమాదం సంభవిస్తే అధికారులే అందుకు బాధ్యత వహించాల్సి ఉంటుందని రైతులు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

చీరాల టౌన్: ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం సామాజిక బాధ్యతని, వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఈపురుపాలెం పంచాయతీ సెక్రటరీమురళీ బాపూజీ అన్నారు. శనివారం ఈపురుపాలెం గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, వీధుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించి వార్డుల్లో పేరుకుని ఉన్న చెత్తకుప్పలను, చిల్లచెట్లను తొలగించి బ్లీచింగ్ చల్లించారు. ఈసందర్భంగా సెక్రటరీ మాట్లాడారు. గ్రామంలోని నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి పంపిణీ చేసిన డస్ట్‌బిన్లును వినియోగించుకుని తడిచెత్త, పొడిచెత్తను వేర్వేరుగా నిల్వచేసి పారిశుద్ధ్య కార్మికులకు చెత్త బుట్టలను అందించాలన్నారు. పరిసరాల శుభ్రతకు ప్రజలందరు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

రికార్డులను అప్‌డేట్ చేయాలి


కారంచేడులో రికార్డులను పరిశీలిస్తున్న పీడీ రాధామాధవి

కారంచేడు: ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్తలు సెంటర్‌కు సంబంధించిన అన్ని రకాల రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని ఐసీడీఎస్ బాపట్ల జిల్లా ప్రాజెక్టు డెరెక్టర్ రాధామాధవి అన్నారు. శనివారం ఆమె మండల కేంద్రమైన కారంచేడులో 12వ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి రోజూ మండలాల్లోని అంగన్‌వాడీ సెంటర్లను విజిట్ చేసిన సీడీపీఓలు, సూపర్‌వైజర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేసిన డేటా ఆధారంగా పీడీ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ప్రతి సెంటర్‌లో చిన్నారుల ఎంత మంది ఉన్నారు, ఎంత మంది హాజరయ్యారనే వివరాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే గర్భిణులు, బాలింతల వివరాలను సైతం ఆమె పరిశీలించారు. వారికి అందించే పౌష్టికాహారం పరిశీలించారు. అంగన్‌వాడీ సెంటర్ ఉండే ప్రదేశంలోను పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలే కార్యకర్తలు చర్యలు తీసుకోవాలని సూచించారు. చిన్నారులు ఆడుకోవడానికి వీలుగా ఉండేలా గాలి, వెలుతురు, శుద్ధమైన తాగునీటిని కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సంరక్షణలో లోపాలు ఉండకూడదన్నారు. పీపీ-1,2 పుస్తకాలును కూడా ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కార్యకర్త రాధ, ఆయా, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం


తిమిడెదపాడులో పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ నేతాజీ

తిమిడెదపాడు (కారంచేడు): ఇంటి పరిసరాలు పరిశుభ్రతగా ఉంచుకుంటే సీజనల్‌గా వచ్చే వ్యాధులు దూరమవుతాయని ఎంపీడీఓ కె. నేతాజీ అన్నారు. బాపట్ల డీపీఓ ఆదేశాల మేరకు మండలంలోని కారంచేడు, తిమిడెదపాడు గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులు నిర్వహిస్తున్న పనులను ఆయన పరిశీలించారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తల సేకరణలో తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలను ఆయన వివరించారు. చెత్తలను వేరు చేసి ఇవ్వడం వలన ఎన్నో ఉపయోగాలున్నాయన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలను మెరుగు పరిచేలా గ్రామాల్లో అవగాహన చర్యలు చేపట్టాని కార్యదర్శులకు సూచించారు. అలాగే ప్రజలకు అవసరమైన శుద్ధమైన తాగునీటిని ఎలా సరఫరా చేస్తున్నారో ఆయన పరిశీలించారు. శుద్ధమైన తాగునీటి సరఫరాకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లకు సూచించారు. ఈఓపీఆర్డీ ఎల్‌కే కృష్ణ, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

చీరాల అర్బన్: విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ బి.హరిప్రసాదరావు శనివారం తెలిపారు. చీరాల మండలంలోని దేవాంగపురి, రామకృష్ణాపురం, సాల్మన్‌సెంటర్, పాతచీరాల, గంజిపాలెం, ఉడ్‌నగర్, కొత్తపేట, చీరాల పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అంతరాయం కలుగుతుందన్నారు.

అండర్ 16 క్రికెట్ జట్టు ఎంపిక


ఎంపికైన జట్టు సభ్యులతో అసోసియేషన్ సభ్యులు కోచ్‌లు

మేదరమెట్ల: ఉమ్మడి ప్రకాశం జిల్లా పీడీసీఏ ఆధ్వర్యంలో అండర్ 16 క్రికెట్ క్రీడాకారులు 16 మందితో కూడిన జట్టుతో పాటు స్టాండ్ బైగా నలుగురు క్రీడాకారులను ఎంపిక చేసినట్లు ప్రకాశం జిల్లా అసోసియేషన్ సెక్రెటరీ కారుసాల నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాపట్ల జిల్లా కొరిశపాడు మండలంలోని రావినూతల గ్రామంలో గల ఆర్‌సీఏ క్రికెట్ స్టేడియంలో ఈనెల 25 నుంచి 28 వరకు క్రీడాకారులను ఎంపిక చేసినట్లు వివరించారు. జూలై 3న మంగళగిరి, పేరేచర్లలో అంతర్‌జిల్లా క్రికెట్ పోటీల్లో పాల్గొంటుందన్నారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు నవీన్‌కుమార్, జాయింట్ సెక్రటరీ బచ్చు శ్రీనివాసరావు, ట్రెజరర్ హనుమంతరావు, సభ్యులు బలరామ్, కోచ్‌లు చంద్రశేఖర్, బాబురావు పాల్గొన్నారు.

ఎంపికైన జట్టు సభ్యులు వీరే..

పి.సుమిత్ సందేష్ (కెప్టెన్), ఆర్. హేమంత్ రాయల్ (వైస్‌కెప్టెన్), హెచ్. భవిష్, ఎస్. అభినవ్, టి.శశాంక్, డి. మార్టిన్, కె.రామ్‌చరణ్, ఐ. కుషీశ్వర్ శర్మ, ఎం.పృథ్వీరాజ్, ఎం.దిండుగణేష్‌రామ్, సీహెచ్ సుప్రీత్, ఎం.సిద్దార్థ, జీ.అరవింద్, కె.వైభవ్, జె.దినేష్, డి.కెల్విన్, స్టాండ్ బై.. బి.వినయ్, జీ.జశ్వంత్, బి.నిశాంత్, వి.రిషిక్ చక్రవర్తి.

స్వల్ప అగ్నిప్రమాదం

సంతమాగులూరు (అద్దంకి రూరల్): సంతమాగులూరు మండలం పాతమాగులూరు గ్రామంలో శనివారం సాయంత్రం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు విద్యుత్ తీగలు ఒక దానికి ఒకటి రాజుకుని నిప్పురవ్వలు ఎగిసి పడ్డాయి. దీంతో అక్కడ ఉన్న పేడ దిబ్బలు అగ్నికి ఆహుతి ఆహుతయ్యాయి. ప్రజలు మంటలపై నీరు పోసి అదుపుచేశారు.

నట్టల నివారణతో జీవాలు భద్రం


నట్టల నివారణ క్యాంపు పరిశీలిస్తున్న ఏడీఏ

అద్దంకి: జీవాల్లో నట్టల నివారణ చేయడంతో గొర్రెలు వ్యాధులకు దూరంగా, బలంగా ఉంటాయని ఏడీఏ బ్రహ్మయ్య అన్నారు. నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తిమ్మాయపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న నట్టల నివారణ క్యాంపును ఆయన శనివారం పరిశీలించారు. కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ హనుమయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ మండలంలోని 26 గ్రామాల్లో ఉన్న 62 వేల జీవాలకు క్యాంపుల నిర్వహణతో నట్టల నివారణ మందును వేయనున్నట్లు చెప్పారు. గొర్రెలు, మేకల్లో అంతర పరాన్నజీవులను లేకుండా చేయడం కోసమే ఈ నట్టల నివారణ మందు వేస్తామని చెప్పారు. ఏలికపాము, జలగ, బద్దె పురుగులు లోపల ఉండటం వలన మేకలు, గొర్రెలు తిన్న ఆహారం అవి తినడంతో, జీవాలు బక్కచిక్కి నీరసించి పోతాయని చెప్పారు. వాటి నవారణతో బలంగ తయారవుతాయని చెప్పారు. గోపామిత్రలు, ఏహెచ్‌లు, గొర్రెల యజమానులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంఖ్య పెంచండి

బళ్లికురవ: బడి ఈడు కలిగిన బాలబాలికలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈఓ – 2 కె. రమేష్‌బాబు కోరారు. స్థానిక పరిషత్ కార్యాలయంలో శనివారం విద్యార్థుల నమోదుపై 20 సచివాలయాల్లోని వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, పీఆర్‌పీలతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో కుమకుమారి అధ్యక్షత వహించారు. జూలై 12 నుంచి 6 నుంచి 14 సంవత్సరాల్లోపు విద్యార్థులు చేరేలా కృషి చేయాలని కోరారు.

కొత్త పోలింగ్ బూత్‌ల ఏర్పాటుకు చర్యలు

అద్దంకి రూరల్: పోలింగ్ బూత్ దూరంగా ఉండి, ఓటర్లు అధికంగా ఉంటే కొత్త బూత్‌లు ఏర్పాటు చర్యలు తీసుకుంటామని అద్దంకి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి విజయజ్యోతి కుమారి తెలిపారు. శనివారం పోలింగ్ బూత్‌లను ఆమె పరిశీలించారు. 1200 కు మించి ఓటర్లు ఉంటే కొత్తగా పోలింగ్ బూత్ ఏర్పాటు చేస్తామన్నారు. తహసీల్దార్ శ్రీచరణ్ ఆర్ఐ, సిబ్బంది ఉన్నారు.

ఇళ్లవద్దనే రేషన్ పంపిణీ

చీరాల టౌన్: ప్రభుత్వ ఆదేశాల మేరకు వృద్ధులు, దివ్యాంగులకు ఇళ్ల వద్దకు వెళ్లి రేషన్ సరుకులను పంపిణీ చేయాలని చీరాల ఆర్డీఓ తూమాటి చంద్రశేఖర్ నాయుడు సూచించారు. శనివారం చీరాల నియోజకవర్గంలోని చీరాల మండలంలోని గ్రామాలు, మున్సిపాలిటీలోని పలు రేషన్ దుకాణాల పరిధిలోని వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే డీలర్లతో రేషన్ సరుకుల పంపిణీని ప్రారంభించారు. రేషన్ దుకాణాలకు కేటాయించిన బియ్యం, పంచదార నిల్వలు, స్టాక్‌రిజిస్టర్, సరుకులు పంపిణీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ దివ్యాంగులు, వృద్ధులు, మంచంలో ఉండి చికిత్సలు పొందుతున్న వారికి ఇళ్ల వద్దకే వెళ్లి సరుకులు అందించాలన్నారు. ప్రభుత్వ ప్రతినెలా 1వ తేదీ నుంచే డీలర్లు విధిగా రేషన్ దుకాణాల ద్వారానే ప్రజలకు అందించాలన్నారు. రేషన్ తూకంలో వ్యత్యాసాలు లేకుండా సరుకులు అందించాలని, ప్రతి షాపులో స్టాక్ రిజిస్టర్, బోర్డులో నిల్వలు ఉంచాలని, కార్డుదారులకు ఇబ్బందులు లేకుండా త్వరగా సరుకులు పంపిణీ చేయాలన్నారు. రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలకు పాల్పడినా, సరుకులకు బ్లాక్ మార్కెట్ తరలించినా చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆర్డీవో డీలర్లును హెచ్చరించారు.

దేవాలయ బాధ్యతలు అప్పగింత


అర్చకులకు దేవస్థానం తాళాలు, వస్తువులు అందిస్తున్న ఈవో శ్రీనివాసరావు

చీరాల టౌన్: మండలంలోని ఈపురుపాలెం గ్రామంలో పేరుగాంచిన గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం కైంకర్యాల బాధ్యతలను దేవస్థాన ఈఓ పోతిని శ్రీనివాసరావు ఆలయ అర్చకులు శంకరశర్మకు శనివారం అందించారు. ఈపురుపాలెం దేవాలయం నిర్వహణ బాధ్యతలను దేవాదాయ కమిషనర్ ఈవో శ్రీనివాసరావుకు అప్పగించారు. దీంతో దేవస్థానం తాళాలు, వస్తువులను గ్రామస్తుల సమక్షంలో అర్చకులకు అందించారు. ప్రాచీన దేవస్థానం అర్చక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని అర్చకులకు కార్యనిర్వహణాధికారి సూచించారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన


చినగంజాంలో బూత్‌లను పరిశీలిస్తున్న ఈఆర్‌ఓ


బూత్‌లను పరిశీలిస్తున్న తహసీల్దార్ బ్రహ్మయ్య

పర్చూరు(చినగంజాం): మండలంలోని పర్చూరు, ఉప్పుటూరు గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను తహసీల్దార్ పి. బ్రహ్మయ్య శనివారం పరిశీలించారు. ఎన్నికలు నిర్వహించేందుకు బిల్డింగ్ దృఢంగా ఉందా లేదా పోలింగ్ నిర్వాహణకు అనుకూలత ఉందా అనే విషయాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ బూత్‌కు 1200కు మించి ఓటర్లు దాటితే దాని కోసం రెండువ పోలింగ్ బూత్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ మాధవీలత, వీఆర్వో వై. శ్రీనివాసరావు, గోవిందరెడ్డి, పి. నాగలక్ష్మి , బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

చినగంజాం: పోలింగ్ బూత్ ఏర్పాటుకు సరైన వసతులు కచ్చితంగా ఉండాలని ఈఆర్‌ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్. లవన్న సూచించారు. శనివారం ఆయన మండలంలోని పోలింగ్ బూత్‌లను సందర్శించారు. ఇందులో భాగంగా మండలంలోని సోపిరాలు(274), కడవకుదురు (268), గొనసపూడి (263), సంతరావూరు (259), పల్లెపాలెం(282), పెదగంజాం(290), పెదగంజాం పల్లెపాలెం(291) కలిపి మొత్తం ఏడు పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు 1200 మంది ఓటర్లుకు మించిన పోలింగ్ బూత్‌లను రెండు పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయాల్సిందిగా సూచించినట్లు తెలిపారు. ఇందుకోసం అవసరమైన గదులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు, ఆర్ఐ బి. దానియేలు, సర్వేయర్ లోకేష్ , వీఆర్వోలు రాధిక, ఆమంచి సత్యనారాయణ, కె. నాగేశ్వరరావు, ఎలక్షన్ కంప్యూటర్ ఆపరేటర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మలేరియా నివారణకు కృషి చేద్దాం


కారంచేడులో మలేరియా నివారణ ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

కారంచేడు: వాతావరణ మార్పులతో గ్రామాల్లో వ్యాపించే మలేరియా వ్యాధులను అంతం చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని డాక్టర్ గోరంట్ల సురేష్‌బాబు అన్నారు. శనివారం మండల కేంద్రమైన కారంచేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నుంచి చినవంతెన సెంటర్ వరకు మలేరియా నిరారణ అవగాహన ర్యాలీని నిర్వహించారు. మలేరియా నివారణ మహోత్సవాలను పురస్కరించుకొని చీరాల, పర్చూరు నియోజకవర్గాల సబ్ యూనిట్ ఆఫీసర్ల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ ర్యాలీలో డాక్టర్ సురేష్‌బాబు మాట్లాడారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. వాడని తొట్లు, పూలకుండీలు, టీకప్పులు దూరంగా వేసుకోవాలన్నారు. గ్రామాల్లో జ్వరాలతో ఉంటే వెంటనే రక్త పరీక్షలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ పృథ్వీరాజ్, డాక్టర్ ఉష, సబ్‌యూనిట్ ఆఫీసర్లు రవిబాబు, శ్రీనివాసరావు, హెచ్ఎస్ డి. శ్రీనివాసరావు, ఎల్‌టీ సుబ్బారావు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.